# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి:సీఐటీయు

**మిర్యాలగూడ నవభూమి జూన్ 29:-** జూలై 9 న జరిగే కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు ఆదివారం స్థానిక ఎఫ్సీఐ వద్ద రైల్వే హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తుందని విమర్శించారు కొత్త చట్టాల వల్ల కార్మికులు శ్రమదోపిడికి గురవుతారని శ్రమకు తగ్గ వేతనం అందదని, కార్మికుల సంక్షేమం కనుమరుగు అవుతుందన్నారు. భవిష్యత్తులో కార్మికులకు పని దొరకకుండా పోతుందని దానివల్ల వారి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికులు తమ పనులను బంద్ చేసి సమ్మెలో పాల్గొని స్తంభింప చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అంజన్రావు బాలకృష్ణ, ఉన్నారు.



# కమ్యూనిస్టు బలంగా ఉంటేనే ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయి




**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి ఈరోజు అప్పిరెడ్డిగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ కార్మికులని వ్యవసాయ కూలీలని చాలా హీనంగా చూస్తున్నారని యాకూబ్ అన్నారు కమ్యూనిస్టులు బలహీనంగా ఉండటం మూలాన పాలక పార్టీలు తమ ఇష్టానుసారంగా పార్లమెంటులో అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసుకుంటూ కార్మికులు రైతుల విషయాలపై చర్చించే ప్రజా ప్రజలు కరువయ్యారని కమ్యూనిస్టులు బలంగా ఉంటే ప్రజా సమస్యల పరిష్కరించబడతాయని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కులం పేరుతో మతం పేరుతో సమాజాన్ని ఇబ్బందం చేస్తుందని అన్నారు దీనికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తానని హామీనిచ్చి 17 నెలలవుతున్న దాని మూసే లేదని అన్నారు హామీలకే తప్ప ఆచరణలో అమలు లేదని అన్నారు గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం వివరిస్తుందని అన్నారు రాబోవు రోజుల్లో ప్రజలను చైతన్యవంతం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు యాకూబ్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిలకర పెంటయ్య పందిరి వీరారెడ్డి రేవూరి స్వప్న నాగవెల్లి కోటమ్మ రేవూరి లక్ష్మి చిన్నపంగు కనకయ్య నాగమణి దేవ కరుణ పోలేపల్లి ఉసేనమ్మ నాగవల్లి ముత్యాలమ్మ కళ్యాణి రమణ అనిల్ రేవూరి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ నిజాముద్దీన్ గుండెపోటుతో మృతి



**హుజూర్‌నగర్ నవభూమి** సూర్యాపేట జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ నిజాముద్దీన్ ( 62) గుండెపోటుతో మృతి చెందారు హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన ఆయన ఆదివారం ఉదయం స్వగృహంలో పంచాయతీ ఎన్నికలపై గ్రామస్తులతో చర్చలో ఉన్న సమయంలో గుండెపోటుకు గురయ్యారు కుటుంబ సభ్యులు వెంటనే హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ నుంచి పరిస్థితి విషమంగా ఉండడంతో కోదాడలోని ప్రైవేట్ హాస్పిటల్కు తరలించగ అక్కడ వైద్యులు ఆయన మరణించారని ప్రకటించారు నిజాముద్దీన్ 1995 లో లింగగిరి గ్రామ సర్పంచిగా సేవాలందించారు , ఆయన భార్య ఫాతిమా 2000లో ఎంపీటీసీగా అనంతరం 2013లో జెడ్పిటిసిగా ఎన్నికయ్యారు హుజూర్నగర్ మండల బీసీ మహిళ రిజర్వేషన్ కేటగిరిలో పోటీ చేసిన ఆమెకు నిజాముద్దీన్ సామాజిక సేవ పార్టీ పట్ల కమిట్మెంట్ దృష్టిలో ఉంచుకొని అప్పటి ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డి టికెట్ ఇచ్చారు ఫాతిమా 2013 నుండి 2018 వరకు జడ్పిటిసిగా పనిచేశారు నిజాముద్దీన్ మృతి పట్ల రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి కాంగ్రెస్ సీనియర్ నేత,టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు

# సూర్యాపేట జిల్లా కేంద్రానికి నవోదయ విద్యాలయం,కేంద్రీయ విద్యాలయం కేటాయించడం అభినందనీయం



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించుట కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు కు కృషి చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి జిల్లా నాయకులు మంచాల రంగయ్య ఆదివారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచాల రంగయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల కృషి ఫలితముగా ప్రతిష్టాత్మక నవోదయ, కేంద్రీయ పాఠశాలలు కేటాయించడం వలన తన చిరకాల స్వప్నం నెరవేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరం ఐదో తరగతి,6 వ తరగతి వారికి తాత్కాలికంగా రెడ్డి హాస్టల్లో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఆసక్తిగలవారు కళాశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలన్నారు .జవహర్ నవోదయ విద్యాలయం లో హాస్టల్ వసతి, కేంద్రీయ విద్యాలయంలో డే స్కాలర్స్ వసతి కలదని తెలిపారు. బాల బాలికలకు అడ్మిషన్లు లభించనని పూర్తి వివరాలు త్వరలో నోటిఫికేషన్ ద్వారా సమాచారం తెలియజేయునని తెలిపారు..

# వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**పాలకుర్తి నవభూమి జూన్ 29** జనగామ జిల్లా పాలకుర్తి మండలం దుబ్బతండా ఎస్పీ కేవుల తండాలో వర్షాలు కురిసి పంట పొలాలు భాగ పండాలని గ్రామ మహిళలు దుర్గా మాతకు నీళ్లతో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## తొలి బహుజన పోరాట యోధులు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ నేటి తరానికి ఆదర్శం

**గరిడేపల్లి నవభూమి:** తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేశారు.ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ చరమంద రాజు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగిర్దర్ ఆగడాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు.చాకలి మంగలి కుమ్మరి దూదేకుల ఇలా బహుజనుల ను ఏకం చేసి మొగల్ చక్రవర్తి ఔరంగజేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లా ను ఏడు నెలలు పాలించిన సాహస వీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు.కేవలం 12,000 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకొని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే



ఏదైనా సాధించవచ్చు అని పాపన్న జీవితం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించారు. యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్ బత్తిని ధర్మయ్య గౌడ్ చామకూరి గురుస్వామి గౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్, అనంతు చంద్రయ్య గౌడ్ చామకూరి అంజి గౌడ్,అనంతు వీరబాబు గౌడ్, మండవ సైదులు, రాయి కింది వెంకన్న, బత్తిని శివ, పోలంపల్లి అంజి,మెల్సు ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు బిక్షం,బండి తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్ పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను మూసివేతకు

# గురిచేసే విధానాలను విడనాడాలి

## టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

**మహబూబాబాద్ టౌన్ జూన్ 29, నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, వాటిని మూసివేతకు దారితీసే విధానాలను రూపొందిస్తూ, బాహ్యంగా వాటిని ప్రోత్సహిస్తున్నట్లు ప్రకటనలు జారీ చేస్తోందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ ఆరోపించారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల పేరుతో కొత్త స్కూళ్లను స్థాపిస్తూ సాంప్రదాయ ప్రభుత్వ బడులను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.యంగ్ ఇండియా, ఇంటిగ్రేటెడ్, పబ్లిక్, ఫౌండేషన్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, ఏకలవ్య మోడల్ స్కూళ్లు, కెజిబివి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, స్పోర్ట్స్ స్కూళు ,, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ వంటి వివిధ పేర్లతో కొత్త పాఠశాలలను ఏర్పాటు చేస్తూ సంప్రదాయ బడులను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ స్కూళ్లు, సొసైటీ గురుకులాల ఒత్తిడి మధ్య విద్యార్థులను నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయులు కష్టపడుతుంటే, ప్రభుత్వం వారిపై బురదజల్లే చర్యలు చేపడుతోందని విమర్శించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయడానికి 10 శాతం ముడుపులు చెల్లించాల్సిన అవినీతి వ్యవస్థ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, సోమారపు ఐలయ్య, జిల్లా కమిటీ





సభ్యులు బొల్లం శ్రీనివాస్, చీకటి వెంకట్రామనర్సయ్య, చీకటి ఉపేందర్, వై. సాయిబాబు, రాచకొండ ఉపేందర్, టీ. రవీందర్, జి. కిషన్, పెండ్లి రవీందర్ రెడ్డి, కొండం జనార్ధన్, కె. వెంకటేశ్వర్లు తదితర మండల బాధ్యులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి చింతల బస్తీలో

# జ్ఞానమాల సమర్పించిన ఇస్మాయిల్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 29:** ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 25వ వారం, చింతల్ బస్తీ, మల్కాజిగిరి.ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఎస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి సంఘం నాయకులు ఉపేందర్, కుమారస్వామి, నర్సింగరావు,నీలం సతీష్, పద్మారావు, నర్సింగ్, మనోహర్,గణేష్,కన్నయ్య,రామరాజు,రాజు,చందర్,మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.తార్నాకలో 209 వ జ్ఞానమాల తార్నాక చింతల్ బస్తీలో ప్రతి ఆదివారం నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి 209 వ వారం పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ మా జీవితాలు మార్చినటువంటి మా తండ్రి అయినటువంటి మహనీయుడు మహానుభావుడు ఎప్పుడూ మా జీవితాల్లో వెలుగులాగా కనిపిస్తూ మా బతుకులు మార్చినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదివారం ఆయనని కొలుస్తూ ముందుకు పోవాలని మా బస్తి పెద్దలైనటువంటి సుద్దాల సురేష్ ఎం రాజయ్య టీ లక్ష్మణ్ గూడ నర్సింగ్ రావు గూడ యాదగిరి ఆనంద్ వి మల్లేశం ఎండి అఫ్సర్ బాయ్ పి నర్సింగరావు ఎల్ భాస్కర్ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం విజయవంతం గా నిర్వహిస్తున్నారు.యాప్రాల్‌లో 76వ వారం జ్ఞానమాల యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఆదివారము ఉదయము 76 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతముగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వైపీ నరసింహ బుర్కా కృష్ణ కే బాలయ్య,రామ్ చందర్ ఏపీ బాబు మాల రాజు శివకుమార్ జి కృష్ణ గోపాల్ మహేష్ కుమార్ రాము నవనీత, టైలర్ సూర్య కుమార్, శ్రీలత, స్వప్న, కింద బస్తీ నవనీత ఇంకా మహిళా నాయకులు జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు వారందరికీ అంబేద్కర్ సంఘం తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నానామ కౌకూర్లో 75వ వారం జ్ఞానమాల ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్









గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 75 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో (జేబీఎస్) సలహాదారులు జి పి శ్యామ్ రావు.. దళితరత్న పోతరాజు శ్రీనివాస్. బత్తుల దుర్గా దాస్. డిఎల్ సర్వేస్. మహనీయులకు పూలమాలంకరణ చేయగా. (జె బి ఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ. కోశాధికారి మేకల రమేష్ .ఆర్ వీరన్ కుమార్. వై రవి. అంబేద్కర్ మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. దొంతు లక్ష్మీబాయి. కే పద్మిని. డి జయమ్మ .బి కోమల. భీమాల. లతా మాన్.ఎన్ సుభాషిని. మొదలగువారు పాల్గొని జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళు లు అర్పించారు.ఆనంద్ బాగ్ చౌరస్తాలో 199 వ వారం జ్ఞానమాల మల్కాజ్గిరి మున్సిపల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌ రస్తాలో 199 వ వారం జ్ఞానా మాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొలిపాక రామ్మోహన్ , రాజయ్య, భాను ప్రకాష్, సద్గుణ రావులు పాల్గొన్నారు

# మహబూబాబాద్‌లో తక్షశిల పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**మహబూబాబాద్‌టౌన్,జూన్29, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ లోని అక్షర కాన్సెప్ట్ స్కూల్‌లో 1996-97 విద్యా సంవత్సరంలో తక్షశిల పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఒక ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ విద్యార్థి దశలోని ఆనాటి స్మృతులను గుర్తు చేసుకుని, ఆనందకర క్షణాలను పంచుకున్నారు.కార్యక్రమంలో భాగంగా, పూర్వ విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతా భావంతో గౌరవ సూచకంగా విరాళాలను అందజేశారు. ముక్తియార్ కుటుంబానికి రూ.15,000, దార ఐలయ్య కుటుంబానికి రూ.5,000, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.5,000 విరాళంగా అందించారు. అదనంగా, తమ విద్యా జీవనంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులైన ఉపాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బుచ్చి రామయ్య, షేక్ అలీ, వనజలను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులైన రాజవర్ధన్, ప్రవీణ్, శ్యామ్, సుభాష్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొని, తమ గురువులతో గడిపిన క్షణాలను ఆనందంతో గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా, 1996-97 బ్యాచ్ విద్యార్థులు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీకి మరో రూ.5,000 విరాళం అందజేసి, విద్యా రంగంలో తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించారు.ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య ఐక్యతను, గురువుల పట్ల గౌరవాన్ని, సమాజం పట్ల బాధ్యతను ప్రదర్శించే ఒక అద్భుత వేదికగా నిలిచింది.

# నిరుద్యోగ యువతకు శుభవార్త.. ఉచితంగా డేటా ఇంజినీర్ కోర్సు

## శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా డేటా ఇంజినీర్ కోర్సు ప్రకటన

**మహబూబ్‌నగర్, జూన్ 29, 2025:** శ్రీ సత్యసాయి సేవా సంస్థ, నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తోంది. ఈ కోర్సుకు 2022-2025 మధ్య BSc, MSc, B.Tech, M.Tech, MCA పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులు.ఆసక్తి ఉన్నవారు www.sethu.ai నమోదు చేసుకోవచ్చు లేదా 9052372023 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.ఎంపికైన అభ్యర్థులకు బేసిక్ అడ్వాన్స్‌డ్ పైథాన్, %ూు, దీ×% టూల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయి. కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందిస్తారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## తిప్పాపూర్ గోశాలలో 137 జతల కోడెల పంపిణీ

**సిరిసిల్ల జూన్ 29 నవభూమి బ్యూరో:** కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# గత ప్రభుత్వంలో మంజూరు అయిన పనులకు మళ్ళీ శంకుస్థాపన చేయడం సబాబు కాదు



**పాలకుర్తి నవభూమి జూన్ 29** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రివ ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో పాలకుర్తి మండల కేంద్రంలో 17 కోట్ల 50లక్షల నిధులు మంజూరు చేయించి 50పడకల హాస్పిటల్ ను శంకుస్థాపన చేశారు అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో,సోమనాథుని, స్మృతి వనం, కల్యాణ మండపం,బమ్మెర పోతన ఆలయం, ఆడిటోరియం, పోతన సమాధి, పనులు 80% శాతం పూర్తి చేసినప్పటికి,మిగిలిన ఉన్న పనులను ఎమ్మెల్యే సకాలంలో పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో..నల్ల నాగిరెడ్డిపాలకుర్తి మాజీ ఎంపీపీ,కడుదుల కరుణాకర్ రెడ్డి పాలకుర్తి పట్టణ అధ్యక్షులు,మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాము శ్రీను,మండల ఉపాధ్యక్షులు,కారుపోతుల వేణు ఎఫ్ఎస్సిఎస్ వైస్ ఛైర్మెన్,కటారి పాపరావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాటూరి యాకయ్య విస్నూర్ మాజీ ఎంపీటీసీ,కత్తి సైదులు వల్మిడి మాజీ సర్పంచ్,లకావత్ వెంకట్ నాయక్ పాలకుర్తి మండల యువజన నాయకులు,గాదేపాక శ్రీను,కీర్తి రాజు లకావత్ సురేష్,కోలా నారాయణ,జిట్టబోయిన కొమురెల్లి,ఉప్పుల సాయి,ముఖ్య నాయకులు, యూత్, సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని గ్రామ దేవాలయాల్లో కుమ్మర్లను పూజార్లుగా గుర్తించాలి

### కుమ్మర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఏనుగుతల యాదగిరి



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్(29)** తెలంగాణకుమ్మర్ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆకారపు మోహన్ ఆదేశాల మేరకు గ్రామ దేవాలయాల్లో కుమ్మరులను పూజారులు గా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని రాష్ట్రప్రధానకార్యదర్శి,ఏనుగుతల యాదగిరి తెలిపారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆషాడ.శ్రావణమాసాల్లోబోనాలకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామ దేవాలయాలకు బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంఐదు కోట్ల బడ్జెట్లో కేటాయించాలని ఆయా జిల్లాలోని గ్రామాల్లో అధికారిగా ప్రభుత్వం కుమ్మర్ల ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అదేవిందగా తెలంగాణ రాష్ట్ర గౌరవ నీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ,బీసీసంక్షేమశాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్లకు ప్రత్యేక విజ్ఞప్తిని తెలియ జేస్తున్నామని కుమ్మర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు తల.యాదగిరి తెలిపారు.

## దామెరకుంట గ్రామ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుండె పోటుతో మృతి


### కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాటారం,జూన్ 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పసుల శ్రీనివాస్ ఆదివారం రోజున తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందాడు.విషయం తెలిసిన వెంటనే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకుంట గ్రామానికి వెళ్లి శ్రీనివాస్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ బాషాని రఘువీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల చెందు,ఆత్మకూరి కుమార్, అరిగెల వెంకటరాజ్యం,గురెడ్డి సాయి,ముద్దం బాపు,జిల్లెల సాగర్,కోడి ప్రవీణ్,కోడి రమేష్,జిల్లెల లింగయ్య తదితరులు పాల్గొన్నారు .

## సీనియర్ కాంగ్రెస్నాయకులు కీ.శే ఉబ్బపల్లి సోములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 29:-** మిర్యాలగూడ పట్టణం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీ.శే ఉబ్బపల్లి సోములు కాంస్య విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబ్బపల్లి సోములు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని, నాకు వ్యక్తిగతంగా చాలా దగ్గరి మిత్రుడని గుర్తు చేశారు. అనంతరం వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, మెరుగు రోశయ్య, మాజీ వైస్ చైర్మన్ ఎండి. మాగ్ధూమ్ పాషా, ఎ.నాగార్జునచారి, మార్కెట్ మాజీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య యాదవ్, మాజీ బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, మాజీ కౌన్సిలర్లు ఎండి. మాజీద్, కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, ఇనాయత్ అహ్మద్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, కోల రామస్వామి, దైద వెంకటేష్, పిసికే ప్రసాద్, తీరందాసు విష్ణు, దైద సోమసుందర్, చందు యాదవ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాలోత్ రవీందర్ నాయక్, డీవీపీ సుబ్బారావు, కృష్ణ, ఎర్ర శ్రీను, కొర్ర లింగరాజు, బంటు రాము, నాగేందర్, కుటుంబ సభ్యులు ఉబ్బపల్లి వెంకమ్మ, వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్ రావు పాల్గొన్నారు.





# మీడియా స్వేచ్ఛ హరించడమే

### అసిఫాబాద్లో జర్నలిస్టుల నిరసన,ర్యాలీ





**ఆసిఫాబాద్-నవభూమి :** మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి చేయడం మీడియా స్వేచ్ఛ హరించడమే అని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యాం నాయక్ , టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, టీయూడబ్ల్యూజే( హెచ్ 143) జిల్లా కన్వీనర్ రావి నాయక్ అన్నారు. మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. అంతకముందు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీడియా ఛానల్ కథనాలపై అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలి గాని భావ స్వేచ్ఛకు భంగం కలిగించినట్లు మీడియా సంస్థల కార్యాలయాలపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మీడియా స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మహా టీవీ ఛానల్ కార్యాలయంపై దాడి చేసిన దుండగులను గుర్తించి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , జర్నలిస్టులు రవి, రాజ్ కుమార్ , ఖలీల్, వెంకటేష్ , అవినాష్ , సదశివ్, భీమ్రావు , రాందాస్, శ్రీను , శ్రీధర్, మినేష్, సోజర్ , ముబాషిర్ తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్ట్ స్వేచ్ఛ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి జర్నలిస్టు స్వేచ్ఛ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యాం నాయక్ , టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, టీయూడబ్ల్యూజే( హెచ్ 143) జిల్లా కన్వీనర్ రావి నాయక్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో మృతికి సంతాపం ప్రకటించి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు స్వేచ్ఛ సామాజిక సేవలు ముందుంటూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని , ఆమె సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమె మరణం పై పారదర్శకంగా దర్యాప్తు చేసి మృతికి కారకులు ఎంతటి వారైనా చర్యలు తీసుకుని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

### బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల

# సన్నాహక సమావేశం

**పాలకుర్తి నవభూమి జూన్ 29** బీఆర్ఎస్ నేత రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు...జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఆదివారం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విస్నూర్ గ్రామ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ కారుపోతుల వేణు,విస్నూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ దొంతమల్ల గణేష్, చీమలబాయి తండ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెన్నమనేని రమేష్ రావు,విష్ణుపురి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అల్లమనేని రమేష్ రావు,చీమలబాయితండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జరుపుల కోటేశ్వర్,విస్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ నకీర్త యాకయ్య,విస్నూర్ గ్రామ మాజీ ఎంపిటిసి మాటూరి యాకయ్య,విస్నూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బేజాడి సురేష్,విష్ణుపూరి కాలనీ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆరూరి పరశు రాములు,చీమలబాయితండా మాజీ ఉపసర్పంచ్ లకావత్ సోమన్న,విస్నూర్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు తక్కలపల్లి చలపతి రావు,చీమలబాయితండా బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లకావత్ జగ్రామ్,పార్టీ ముఖ్య నాయకులు:అడ్డూరి భూపాల్ రావు,తాటిపాముల భద్రయ్య,నకీర్త కిరణ్ కుమార్,పూజారి ఆనంద్,పొలాస అంజయ్య,శిరిగినేని సోమేశ్వరరావు, బాలగాని నాగరాజు,పొలాస యాకయ్య,పొలాస సోమయ్య,నార్లపురం వెంకటేష్,నకీర్త మల్లయ్య,జోగు కుమార్,నకీర్త శ్రీధర్,పొలాస అనిల్,లకావత్ నరసింహ,లకావత్ రమేష్,జరుపుల బాలాజీ,కుంతావత్ దాస్రు,లకావత్ సోమ్లా,బాలగాని వెంకటేష్,నార్లపురం అనిల్,బాలగాని రాజు,వర్ధమాన్ శీను,మగ్గం కుమార్,మారెపల్లి చింటూ, బొమ్మిశెట్టి ముత్యాలు,ఏలూరు వేణు,తాటిపాముల లక్ష్మీనారాయణ,బాలగాని రాజ్ కుమార్ ఒర్రె యాదగిరి, మారిశెట్టి కిట్టి,జొన్న మహేందర్,పార్టీ నాయకులు,యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి బీఆర్ఎస్ మండల నాయకులు







### హైదరాబాద్లో పుట్ట మధు చేసిన

# ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

◆ కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ◆ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం





**కాటారం,జూన్ 29 నవభూమి ప్రతినిధి:** మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పుట్ట మధు చేసిన తప్పిదాలను కప్పి కప్పిపుచ్చు కోవడానికి కపట నాటకాలు ఆడుతున్నారని కాటారం మండలం కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం రోజు కాటారం లోని వైటిసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మంథని నియోజక వర్గంలో దళితులంతా శ్రీధర్ బాబు కు వెన్నంటి ఉన్నారని హైదరాబాదు నుంచి రాష్ట్ర దళిత నాయకులు వచ్చి శ్రీధర్ బాబు గొప్ప తనాన్ని సేవలను కొని యాడారని అన్నారు.పుట్ట మధు ప్రెస్ మీట్ లో శ్రీధర్ బాబు కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చేసిన నిరాధార మైన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ ప్రాంతంలో జరిగిన హత్యలు దోపిడీలు దొంగ.తనాలన్నీ చారిత్రక ఘట్టాలని పుట్ట మధు పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు.శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల చాలా గౌరవంగా ప్రేమతో ఉన్నారని,వారి అవసరాలను పనులను స్వేచ్ఛగా చేస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధి పట్ల పూర్తి అవగాహన కలిగి పనులు చేస్తున్నారని ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఫిర్యాదు చేయకున్నా కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలలో తలదూర్చి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గట్టు వామన రావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరుస్తుందని సిబిఐ విచారణకు ఆదేశించే అవకాశం ఉందని సీనియర్ అడ్వకేట్ల అభిప్రాయపడ్డారని పేర్కొన్నారు.చేసిన తప్పిదాలను,మోసాలను, దోపిడీలను, అన్యాయాలను,హత్యలను కప్పి పుచ్చుకోవ డానికి కపట నాటకాలు ఆడుతున్నారని,ఇవి మాను కోవాలని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ పాత్ర ఏంటని? మీ పార్టీ వ్యవహారాలలో మీరు జోక్యం చేసుకోవాలని హితవు పలికారు.పుట్ట మధు ఆరోపణలు మంథని నియోజకవర్గ ప్రజలను అవమాన పరిచినట్లు ఉందని వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా పోయిన పరువు దక్కించు కోవాలని ప్రజలను తప్పుదోవ పట్టించి గెలు పొందాలని కుట్రలు పన్నుతున్నారని, అందుకొరకు ప్రజలనే దోషులుగా చిత్రీకరించ డానికి కూడా వెనుకాడడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని లేనియెడల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, మండల కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,మాజీ సర్పంచ్ అజ్మీర రఘురాం,నాయకులు కొట్టే ప్రభాకర్,కొట్టే శ్రీహరి, నాయిని శ్రీనివాస్, మంత్రి మధు,ఆత్మకూరీ కుమార్ యాదవ్, కుమ్మరి రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అజీజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాదా మియా, మాచర్ల రాజు,చీమల సత్యం,గోనె మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదా

### కాటారం డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రంజిత్ కుమార్



**కాటారం,జూన్ 29 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని కాటారం డివిజన్ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పెండ్యాల రంజిత్ కుమార్ పేర్కొన్నాడు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో రంజిత్ కుమార్ మాట్లాడుతూ..మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దుండుగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించాడు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని, బెదిరింపులు,దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని అన్నాడు.ప్రజలు,సమాజం దీన్ని ఆమోదించరని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో దాడులకు దిగడం చాలా తప్పు అని పేర్కొన్నాడు. మీడియాలో ప్రసారమయ్యే వార్తలు,కథనాలపై అభ్యంతరాలు ఉంటే చట్ట పరమైన మార్గాల్లో స్పందించాలి కానీ అందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని అన్నారు.మీడియా ఛానల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్య వాదులు తప్పని సరిగా ఖండించాలన్నారు.దాడికి బాధ్యు లైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని,జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరం కూడా ఇలాంటి దాడులను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశాడు.


## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణ మున్నూరు కాపు సంఘ నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గాండ్ల సమ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా అలుగుల సత్తయ్య ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా రామిడి కుమార్, ముఖ్య సలహాదారులుగా పల్లె రాజు,సలహాదారులు కోల శ్రీనివాస్,దామర కొండ భీమయ్య ఉపాధ్యక్షులు ఆత్మకూరు మహేందర్,మెట్ట సుధాకర్,పానుగంటి సత్తయ్య,ఆశణవేని సత్యనారాయణ కోశాధికారి మేకల సురేందర్,కార్యదర్శులు ఉప్పరి చంద్రమౌళి,పెరుక క్రాంతి,వీరమల్ల రాజయ్య,రెంటం రవి సహాయ కార్యదర్శులు ఇందూరు నారాయణ,శా మంతుల రాజన్న,రామిడి రాజన్న,రాంశెట్టి లక్ష్మణ్ ప్రచార కార్యదర్శి నరేడ్ల వెంకన్న,ఎగ్జిక్యూటివ్ మెంబర్ పడాల నరసయ్య లు ఎన్నికయ్యారు.

## గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మాన్ కీ బాత్ కార్యక్రమం

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలనాగరం మండల పరిధిలోని సూరారం గ్రామంలో మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బాలానగర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు బూతు నెంబర్లు 69, మరియు 70లల్లో నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి అభిమానులు, గ్రామస్తులు హాజరైనారని తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పటిష్టంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మాన్ కి బాత్ కార్యక్రమంలో బీజేపీ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, ఆర్. శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, నర్సింలు అసెంబ్లీ కన్వీనర్, పల్లె తిరుపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, కుమార్ నాయక్, మండల అధ్యక్షులు మరియు 150 పైగా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
సోమవారం
30 , జూన్,2025

## తెలంగాణలో విప్లవంలా అభివృద్ధి



**కల్వకుర్తి, -నవభూమి** : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్ర జా ప్రభుత్వంలో విప్లవంలా అ భివృద్ధి జరుగుతున్నదని నాగర్‌క ర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రం లో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆ యన పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం జంగా రెడ్డిపల్లి గ్రామంలో జేపీ నగర్ నుంచి వయా తిమ్మారాసిపల్లి జేపీనగర్ టు పోల్కంపల్లి వ యా జంగారెడ్డిపల్లి తిమ్మరాసిపల్లి వరకు రూ. 25 కోట్ల 60లక్షలతో నిర్మించే డబుల్ రోడ్డు ని ర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయ ణరెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ మల్లురవి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా జంగిరెడ్డిప ల్లిలో జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడు తూ కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప ట్టుదలతో సీఎం సహకారంతో బీటీ రోడ్డు నిర్మా ణానికి 600కోట్లు మంజూరు అయ్యాయన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని పెద్దన్నలా నేను, చిన్న అన్నలా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి పరుస్తామన్నారు. నియోజ కవర్గంలో రోడ్లను అభివృద్ధిపర్చి మెరుగైన రవాణా సౌక ర్యం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, ప సుల సుదర్శన్‌రెడ్డి, పసుల రాజేష్‌రెడ్డి, కల్వకు ర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు వెంకటయ్యగౌడ్,అశోక్‌రెడ్డి,నాయకులు సంజీవ్ కుమార్‌యాదవ్,రమాకాంత్‌రెడ్డి, కొండల్‌ఉన్నారు.

## బాలాజీ స్వీట్ హౌస్ పకోడీలో పురుగులు

### దోమ ప్రధాన చౌరస్తా స్వీట్ హౌస్ దుకాణం పకోడీలో ఆకు తెలు దర్శనం

**పరిగి,జూన్29** (నవభూమి)



వికారాబాద్ జిల్లా, దోమ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో ఉన్న శ్రీ బాలాజీ స్వీట్ హౌస్ పకోడీలో పురుగులు దర్శనమిస్తున్నాయి.దోమ మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పకోడీ తీసుకొని తిందామని చూడగా ఆ పకోడీ లోపల ఆకు తెలు కనబడడంతో ఆ వ్యక్తులు ఒకసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఒకవేళ చికటి సమయంలో చూడకుండా తినేస్తే పరిస్థితి ఏంటని వ్యక్తులు మండిపడుతున్నారు. కావున అధికారులు ఇలాంటి వాటి పైన చర్యలు తీసుకొని ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మాభూమి రథయాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ తలపెట్టిన లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర జులై నాలుగో వారంలో మంచిర్యాల జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాభూమి రథయాత్ర ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అన్నెల లక్ష్మణ్ మాట్లాడుతూ మాభూమి రథయాత్ర బీసీ ఎస్సీ ఎస్టీల కన్నీళ్లు తుడిచే రథయాత్ర అని, ప్రజలు సమస్యలను రథయాత్రలో డాక్టర్ విశారదన్ మహరాజ్ వినతిపత్ర రూపంలో అందించి సమస్యలు పరిష్కారం చేయడం కోసం పోరాటం చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు రామస్వామి, నందిపాటి రాజు,రేగుంట రాకేష్,తాళ్లపెల్లి చంద్రశేఖర్, గొడిసెల సురేందర్, అజయ్, ఆసిఫాబాద్ జిల్లా నాయకులు, రాజ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## స్వేచ్ఛ మృతికి మిర్యాలగూడ జర్నలిస్టుల సంతాపం



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 29:-** జర్నలిస్ట్ స్వేచ్ఛ మృతి పట్ల మిర్యాలగూడ జర్నలిస్టులు సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. ఆదివారం ఎన్ఎస్పి క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్ట్ స్వేచ్ఛ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటన్నారు. జర్నలిస్టు స్వేచ్ఛ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లాం, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్న, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జి.మహేష్, జిల్లా అధ్యక్షులు ఎండి అయూబ్,నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, జర్నలిస్టులు అరుణ్, నాగరాజు, రామ్ ప్రసాద్, నక్క శ్రీను, నాగేందర్, ప్రసాద్, సైదులు, నరసింహ, రవి, ఉమర్, రఫీ ఖాన్, నాగచారి, శివ, సతీష్, శ్యామ్ పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాపు యజమానులు

### పట్టించుకోని వ్యవసాయ అధికారులు



**వాంకిడి నవభూమి** మండలం లోనీ ఫర్టిలైజర్ షాపు యజమానులు అధిక ధరలకు యూరియా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.ఆకా ఫార్మర్ సెంటర్ వద్ద ఒక యూరియా బస్తా 268 కి విక్రయించాల్సి ఉండగా 350 నుండి 400 రూపాయలు వరకు అమ్ముతున్నారు వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం లో పూర్తిగా విఫలమయ్యారు. ఇకనైనా వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి షాప్ కు వెళ్ళి రైతులకు జరుగుతున్న మోసం అధిక ధరను విక్రయించే దుకాణాలపై తనిఖీ చేయకపోవడం, పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని రైతు ఆరోపిస్తున్నారు . ఇకనైనా వ్యవసాయ అధికారులు ప్రత్యేక చొరవ చూపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన





**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణంలోని స్థానిక ఆర్ కె సిఓ ఏ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు మునీర్ పేరిట ఆదివారం నిర్వహించిన మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం కు అపూర్వ స్పందన లభించింది.మున్సిపాలిటీ మాజీ రెండవ వార్డ్ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరం కరీంనగర్ లో ని రెనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మంచిర్యాలలోని మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఎస్ఐ రాజశేఖర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ సందాని,గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ , మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ స్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అబ్బాస్, మాజీ ఎంపిటిసిలు పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం, మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వైద్య శిబిరంలో క్యాతనపల్లి మున్సిపల్ ఏరియాలోని ప్రజలు సుమారుగా 1050 వరకు వివిధ పరీక్షలు నిర్వహించుకొని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుకున్నారు. ఈ క్యాంపులో రక్త పరీక్షలు, బిపి, ఈసీజీ, టుడి ఈకో పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్, చెస్ట్ ఫిజీషియన్, కార్డియాలజీ, న్యూరాలజీ, జనరల్ సర్జన్, ఈ ఎన్ టి, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహకుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ మునీర్ అన్న పేరు చిరస్థాయిగా ఉండాలని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ అజిజ్, టీబిజికేస్ అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య,సీనియర్ జర్నలిస్టు మునీర్ గురించి అతను ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం పాల్గొన్న డాక్టర్లకు, మెడికల్ సిబ్బందికి, సహకరించిన అందరికీ మునీర్ సోదరుడు అడ్వకేట్ సంధాని, స్నేహితుడు యాదిరెడ్డి, అబ్బాస్ ల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేశారు.

### జర్నలిస్టులపై భౌతిక దాడులన్ని

# ప్రజా స్వామ్యంపై దాడులే

- గత 10 ఏళ్ళుగా ప్రజలుచే పరిపాలనా, గౌరవం పొందిన పార్టీ
- ప్రస్తుతం ప్రతి పక్షపార్టీగా ఉండవలిసిన బి ఆర్ యెస్ మూకలే

**మహబూబాబాద్ టౌన్ జూన్ 29:** జర్నలిస్టులపైన జరిగే దాడులు మొత్తం కూడా రాజ్యాంగం ప్రజాస్వామ్యం పైన జరిగే దాడులుగానే భావించాలని, డబ్ల్యూ జే ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ నాయిని ఇంద్రారెడ్డి అధ్యక్షతన జిల్లా కోర్టు సెంటర్ లో శనివారం మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై భౌతిక దాడులకు నిరసన కార్యక్రమంలో పలువురు వక్తలు అన్నారు, తెలంగాణా, మరియు సామాజిక ఉద్యమకారులు (నాగార్జున ) ఉప్పలయ్య, వకీలు దర్శనాల రామకృష్ణ మాట్లాడుతూ... ముందుగా టీ -న్యూ యాంకర్ స్వచ్ఛ మృతికి సంతాపం తెలిపి జోహార్లు అర్పించారు, మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడిని ముక్త ఖండించాలని కోరారు.. ప్రశ్నించే గొంతులు జర్నలిస్టులు ఉంటేనే రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి బలం బలగం అన్నారు మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని ప్రజలపై జరిగిన దాడిగానే భావించాల్సి ఉంటుందన్నారు.. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల అయోధ్య రామయ్య. తొలి సమయం దినపత్రిక ఎడిటర్ మాట్లాడుతూ.. స్వేచ్ఛ లాంటి సామాజిక బాధ్యత, విలువలతో కూడిన జర్నలిస్ట్ ఆత్మహత్య సందర్భంలోనే.. మరొక అత్యంత భయానక దాడులు మహా న్యూస్ ఛానల్ కార్యాలయం భౌతిక దాడులు జరగడాన్ని,జర్నలిస్టు సమాజం ముక్తకంఠం తో ఖండించాలని అన్నారు. అహింసా మార్గంలో చుక్క రక్తం చిందించకుండా, అహింసావాది గాంధీ మార్గంలో రాష్ట్రాన్ని సాధించాలని పిలుపునిచ్చిన అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తి తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు జరగడం దారుణం అన్నారు, పదేళ్లుగా పరిపాలించే అవకాశం పొందిన, ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వర్తించ వలసిన బిఆర్ఎస్ పార్టీ మూకలు ఈదాడులు చేసారనే ఆరోపణలు రావడం అత్యంత విషాద అన్నారు, ఈ నిరసన కార్యక్రమంలో వార్తాపత్రిక బ్యూరో ఆకుల రమేష్, సుమన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

### మహా న్యూస్ కార్యాలయానిపై దాడికి నిరసనగా

# మిర్యాలగూడ జర్నలిస్టుల ర్యాలీ






**మిర్యాలగూడ నవభూమి జూన్ 29:-** హైదరాబాద్ లో మహా న్యూస్ కార్యాలయానిపై దుండగుల దాడికి ఆదివారం మిర్యాలగూడ జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు, అనంతరం పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో ఎఎస్ఐ లక్ష్మణ్ కు వినతిపత్రం అందజేశారు. స్థానిక సాగర్ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం నుండి తెలంగాణ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం, ఆర్టిసి బస్టాండ్ అక్కడ ఎన్ఎస్పి క్యాంపు, తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం గుండా పోలీసు సబ్ డివిజన్ కార్యాలయానికి చేరుకుని ఎఎస్ఐ లక్ష్మణ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ మహా న్యూస్ కార్యాలయానిపై దుండగులు అతి దారుణంగా దాడి చేసి విధ్వంసం సృష్టించారన్నారు. ఇలాంటి సంఘటన ఎక్కడ చూడ లేదని వారన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు తగదని, ఏదైనా ఉంటే వివరణ ఇవ్వాలని కోర్టులున్నాయని వాటిలో తేల్చుకోవాలన్నారు. దాడుల సంస్కృతి మంచిది కాదని, దాడి చేసిన దుండగులను అరెస్టు కఠినతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి మళ్లీ మళ్లీ జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లాం, టిడబ్లుజెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు వెంకన్న, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జి.మహేష్, జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులుఎండి.అయూబ్, మంద సైదులు, కార్యదర్శి గద్దల జయరాజు, జర్నలిస్టులు అరుణ్, నాగరాజు, రామ్ ప్రసాద్, నక్క శ్రీను, నాగేందర్, ప్రసాద్, సైదులు, నరసింహ, రవి, ఉమర్, రఫీ ఖాన్, శివ, సతీష్, శ్యామ్ పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ. 206.64 కోట్లు

**కరీంనగర్ నవభూమి** వానాకాలం సాగుకు రైతు భరోసా సాయం సకాలంలో అందడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఈ నెల 24న సచివాలయంలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా రైతులు ఆ కార్యక్రమాన్ని వీక్షించారు. దీంతో ఈ కార్యక్రమం ఈ విడతకు పూర్తయినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. జిల్లాలో 1,90,195 మంది రైతులకు 206.64 కోట్ల రూపాయలు అందాయి. జిల్లాలో 1,90,606 మంది రైతుల ఖాతాల్లో 207,12,04,857 రూపాయలు జమ చేశారు. 411 మంది రైతులకు వారి వారి బ్యాంకు ఖాతాలు, ఇతర సమస్యల కారణంగా జమ చేసిన డబ్బు వారి ఖాతాల్లో చేరలేదు. దీంతో 47,78,114 రూపాయలు ఆ రైతులకు అందలేదు. ఈ సీజన్‌లో 2,10,904 మంది రైతులకు 211,90,69,841 రూపాయలు రైతు భరోసా సాయంగా అందించాల్సి ఉందని గుర్తించారు. కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు వారి పట్టాదారు పుస్తకాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర సమాచారం వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. ఆయా రైతులు అందించిన సమాచారం మేరకు 1,97,524 మంది రైతుల ఖాతాలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించి వారి వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. 1,90,606 మంది రైతులకు మాత్రమే డబ్బు ట్రెజరీకి పంపించారు. వివరాలు అప్‌లోడ్ చేసిన రైతుల్లో ఇంకా 6,828 మందికి రైతు భరోసా సాయాన్ని పంపించాల్సి ఉన్నది. విజయోత్సవ సభ అయిన రోజు నుంచి కొత్తగా రైతుల ఖాతాల్లో జమ చేయడానికి ట్రెజరీకి డబ్బు పంపించినట్లు ఆన్‌లైన్‌లో చూపించడం లేదు. దీంతో ఆ రైతులకు ఈ సీజన్‌కు డబ్బు వస్తుందా, రాదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వచ్చే సోమ, మంగళవారాల్లో బ్యాంకు ఖాతాలకు డబ్బు రాని పక్షంలో ఈ సీజన్‌కు ఇక ఇంతే కావచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.మానకొండూర్ మండలంలో అత్యధికం జిల్లాలో అత్యధికంగా మానకొండూర్ మండలంలో 20,146 మంది రైతులకు 21.86 కోట్ల రూపాయలు రైతు భరోసా సాయంగా అందింది. అత్యల్పంగా కరీంనగర్ అర్బన్ మండలంలో 12 మంది రైతులు 1.58 లక్షల రూపాయలు పొందారు. ఈ విడతలో చొప్పదండి మండలంలో 13,317 మంది రైతులకు, గంగాధర మండలంలో 14,388, రామడుగు మండలంలో13,902,ఇల్లందకుంట మండలంలో10,707, హుజూరాబాద్ మండలంలో 13,672, జమ్మికుంట మండలంలో 12,398, సైదాపూర్‌లో 13,819, వీణవంకలో 14,557 మంది రైతులకు రైతు భరోసాయం అందింది.



## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



**రామకృష్ణాపూర్-నవభూమి:** జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పిలుపునిచ్చారు.పట్టణంలోని స్థానిక యూనియన్ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన నిర్ణయం మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బొగ్గుగని కార్మికులు కూడా పాల్గొని విజయవంతం చేయాలన్న నిర్ణయం మేరకు కోల్ ఇండియా తో పాటు సింగరేణిలోనూ కార్మికులందరూ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.లేబర్ కోడ్ అమలు కాకముందే పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో పని గంటలను పెంచే విధంగా కేబినెట్లను ఆమోదం చేసుకున్నారని భవిష్యత్తులో లేబర్ కోడులు అమలు అయితే పనిగంటలను పెంచి కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.అనంతరం లేబర్ కోడ్ వలన జరుగు నష్టాన్ని వివరించే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వద్లకొండ.ఐలయ్య,సెక్రటరీలు జడల ప్రవీణ్, బుద్ధ సురేష్, అంగడి రాజ్ కుమార్, పసునూటి శ్రీకాంత్, ధనిశెట్టి సురేష్, నాగవెల్లి శ్రీధర్,పంగ మల్లేష్,తాజుద్దీన్, సయ్యద్ అమీన్ నామాని సురేష్ పాల్గొన్నారు

## వరద పారిందా.. వాగు దాటనియ్యదు

### లోలెవెల్ వంతెనతో ప్రయాణికుల ఇక్కట్లు

### మండల కేంద్ర సమస్య పట్టించుకునే నాథుడే లేడు

### వర్షాకాలంలోనే వాగు గుర్తుకొస్తది



**మహాముత్తారం జూన్ 29 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని హాస్పిటల్ దగ్గర "లోలెవెల్ వంతెన" వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక మండల కేంద్రం ఇక్కడ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయి, మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వారి అవసరాల కోసం వస్తూపోతూ ఉంటారు. వర్షాకాలంలో వివిధ రంగాల ఉద్యోగులు వారి కార్యాలయాలకు రావాలంటే అకాల వర్షాలకు వాగు దాటనీయక జంకుతున్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఎక్కడి వారు అక్కడే ఉండాల్సిన పరిస్థితిని లోలెవెల్ వంతెన కలిగిస్తుంది. ప్రయాణం ప్రాణ సంకటంగా మారి ప్రమాదం పొంచి ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు వాగు దగ్గర రోడ్డు తెగిపోయింది. గత ప్రభుత్వం అక్కడ తాత్కాలిక మరమ్మత్తులు చేసి వదిలిపెట్టారు, ఇప్పుడు ఆ రోడ్డుకు ఇరువైపులా పెద్ద అఖాతం లాంటి గుంతలు ఏర్పడ్డాయి. ఈ సంవత్సరం గట్టి వర్షం కొడితే ఆ తాత్కాలిక రోడ్డు కూడా కొట్టుకుపోతుంది. వర్షాకాలంలో లోలెవెల్ వంతెనపై నుండి నీళ్లు జలపాతంల పారుతూ వాహనదారులకు అడ్డంకిగా ఏర్పడుతాయి. వరద పారిందంటే వాగు దాటనియ్యదు. మళ్లీ వర్షాకాలం వస్తేనే ఈ వాగు రాజకీయ నాయకులకు, అధికారులకు గుర్తుకు వస్తుంది. కానీ, అంతవరకు ఎవ్వరూ కూడా పట్టించుకునే నాధుడే లేడు. ప్రస్తుత ప్రభుత్వం ఈ లోలెవెల్ వంతెన తొలగించి హైలెవెల్ వంతెన నిర్మించి ప్రజారవాణకు సహకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.







## గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స చేయాలి

**మిర్యాలగూడ జూన్ 29:-** గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఏ.నాగేశ్వరావు అన్నారు, దామరచర్ల మండలం కేంద్రంలో వైష్ణవి హెూటల్లో ఆదివారం మండల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దోరేపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ మందులు వాడరాదని గ్రామాల్లో గ్లూకోజ్ బాటిల్స్ ఎక్కించరాదని, క్వాలిఫైడ్ డాక్టర్ రాసిన మందులు మాత్రమే వాడాలన్నారు. అర్హతకు మించి వైద్యానికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. లోటస్ హాస్పిటల్ ఎండీ రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కాశీ విశ్వనాథం, జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ చందాల సదానందం, మండల ఉపాధ్యక్షుడు బుర్రి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి నరసయ్య, ప్రధాన కార్యదర్శి రామావత్ నరేష్ , నాగేశ్వరరావు, పులి శ్రీను, భాష, వినోద్ సైదా,దసురు, సాయికుమార్, గణేష్ పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**మహాముత్తారం జూన్ 29 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపాడు గ్రామానికి చెందిన అజ్మీర జయరాజు(26) అనే వ్యక్తి కుటుంబ కలహాల వలన గడ్డి మందు తాగి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రోజు మరణించాడు. అతని అన్నయ్య అజ్మీర రాజు ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ బి.రాజయ్య తెలిపారు.

## నేడు శివ సాయి పిరమిడ్ ప్రథమ వార్షికోత్సవం



**భూపాలపల్లి/మహాముత్తారం జూన్ 29 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరునగర్ 1000 క్వార్టర్స్ లోని సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం యొక్క ప్రథమ వార్షికోత్సవం నేడు సోమవారం జరుపబడునని పిరమిడ్ నిర్వాహకులు గాజుల సుజాత, భాగం సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి హాజరవుతారని తెలిపారు. వారితోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పిరమిడ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం, జిల్లా అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ పాల్గొంటారన్నారు. సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ధ్యానం క్లాస్ ఉంటుందని మధ్యాహ్నం ధ్యాన ప్రసాదం అందించబడునని తెలిపారు. కావున జిల్లాలోని పిరమిడ్ మాస్టర్లంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మావోయిస్టుల లేఖపై స్పందించిన మంత్రి సీతక్క



**ములుగు, నవభూమి:-** ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు.ఆదివాసీల వ్యవహారంపై ఇవాళ(శుక్రవారం) ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు.ఈ జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## ఉపాధిహామీలో కొత్త పనులు

**జగిత్యాల, నవభూమి:-** ఉపాధిహామీ పథకం కింద వర్షాకాలంలో కూలీలతో పలు రకాల పనులు చేయించే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు శ్రీకారం చుట్టారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబం వంద రోజుల పనులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సిబ్బంది ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించారు. కొత్త పనులకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు ఇవ్వాలని రైతులను కోరారు. అయితే కూలీలు ఎంతగా పెరిగితే అంత నిధులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. మ్యాన్ డేస్ పెరిగితేనే ఇతర నిర్మాణలకు నిధులు ఇచ్చే విధంగా ఈ పథకం రూపకల్పన చేశారు.ఈజీఎస్‌లో చేపట్టే పనుల వివరాలు...పంట కాల్వలు, చేపల చెరువు, ఇంకుడుగుంతలు, కంపోస్ట్ ఎరువు, పంట పొలాలకు రోడ్ల నిర్మాణం, మొక్కలు పెంచడంతో పాటు పండ్ల తోటలు, కొబ్బరి మొక్కలు, పామాయిల్ మొక్కల పెంపకం, మునగ, జామ, బత్తాయి, మామిడి, సపోట, వెదురు వనం పెంచడం, మేకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫారాల నిర్మాణం చేపడతారు. ఇవేకాకుండా మరో 18 రకాల పథకాలు కూడా ఉన్నాయి. అయితే ఈ పనులు రైతులకు అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయంలో మేలు జరుగుతుంది. భూమి చదునుతోపాటు వివిధ పథకాలను వర్తింప చేసేందుకు ఈజీఎస్ అధికారులు పల్లెబాట పడుతున్నారు. పంట కాల్వలతో చెరువుల నుంచి నీటిని పొలాలకు పంపించడం, చెరువుల పూడిక తీతతో నీటి నిల్వలు, పాంఫాండ్‌తో పొలాల చదును, ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు పెరుగుదల, నాడవు కంపోస్ట్‌తో పంట పొలాలకు సేంద్రియ ఎరువు లభిస్తుంది. మేకలు, గొర్రెల, గేదెల పెంపకానికి షెడ్ల నిర్మాణాలు ఈ పథకంలో చేపట్టనున్నారు.కూలీలకు ఆర్థిక ప్రయోజనం ఉపాధిహామీ పథకం ద్వారా ఒక్కో కుటుంబం వంద రోజుల పాటు పనులు చేసుకుంటే సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వస్తుంది. దీంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజికంగా ఎదిగేందుకు దోహద పడుతుంది. క్యూబిక్ మీటర్ చొప్పున లెక్క గట్టి ఉపాధి కూలీలకు కూలిని అందజేస్తారు. దీంతో వారి ఇంటిల్లి పాది పూట గడవడంతో పాటు అవసరాలను తీర్చుకుంటున్నారు. ఈజీఎస్ కూలీలకు మరింత ఉపాధి రఘువరన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఉపాధి కూలీలకు మరింత ఉపాధిని ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నాం. ఉపాధిహామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రజలను, రైతులను భాగస్వాములను చేస్తున్నాం.

### మంత్రి పర్యటనతో

## సమస్యలు పరిష్కారమయ్యేనా?

**గద్వాల, నవభూమి:-** జూరాల ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల రోపులు పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర బారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు గద్వాలకు వచ్చారు. జూరాల ప్రాజెక్టుతో పాటు ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రులు గద్వాల కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. అనేక హామీలు ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులకు పూర్వవైభవం తీసుకవస్తామని హామీ ఇచ్చారు. జూరాల ప్రాజెక్టులో ఆపరేషన్ మెయింటనెన్స్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని అందుకే ప్రాజెక్టులో రోప్స్ పాడైపోవడం, గ్యాంటీ క్రేన్ పనిచేయకపోవడం వంటివి జరిగాయని చెప్పారు. తాము పక్కాగా నిర్వహణ చేస్తామని గేట్ల మరమ్మతులు పదిరోజుల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రూ.3.50కోట్లతో మరో కొత్త గ్యాంటీ క్రేన్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్లకూడదని నిపుణుల కమిటీ నివేదించిందని గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేయలేదని అన్నా రు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతో జూరాల కింద కొత్త బ్రిడ్జి నిర్మాణానికి రూ.100కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి ఇచ్చిన హామీ నెరవేరితే గద్వాల, ఆత్మకూర్, అమరచింత మధ్య వ్యాపార సంబంధాలు పెరిగి అభివృద్ధి చెందుతాయని ఇక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నెట్టెంపాడు, తుమ్మిళ్లపై మంత్రి హామీలు అమలు అయి తే నడిగడ్డ సస్యశ్యామలం అవుతుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ గట్టు ఎత్తిపోతల పథకం పనుల పర్యవేక్షణకు వచ్చి ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను అరికట్టి 4టీఎంసీలు నిల్వ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఖరీఫ్ నాటికి లీకేజీలు అరికట్టాల్సి ఉండగా కాలయాపన జరిగింది. మళ్లీ మంత్రి ఇప్పుడు 4టీఎంసీలు నిల్వచేసేందుకు సీడబ్ల్యూ సీ లాంటి సంస్థతో సర్వే



చేస్తున్నామని ఎంత ఖర్చు అయిన 4టీఎంసీల నిల్వ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ వచ్చే ఖరీఫ్ నాటికైన పూర్తయితే చాలని రైతులు కోరుతున్నారు. నెట్టెంపాడులో 90శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా పదిశాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటికోసం నెట్టెంపాడుపై రూ.2753కోట్లతో రివైజ్డ్ అంచనాలు తయారు చేశామని, డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేస్తామ ని హామీ ఇచ్చారు. దీని ద్వారనైనా పెండింగ్ కాలువల నిర్మాణం, లైనింగ్ పనులు పూర్తయితే సాగునీటి సమస్యలు తీరుతాయని రైతులు అంటున్నా రు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగమైన మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి భూ పరిపాలన అనుమతులు ఉన్నప్పటికీ భూసేకరణ జరగలేదు. రైతులు అడ్డుకుంటున్నారు. అయితే మంత్రి త్వరలో భూసేకరణ పూ ర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇది నెరవేరితే ఆర్డీయస్‌లో చివరి ఆయకట్టు రైతుల సాగునీటి కష్టాలు తీరే అవకాశం ఉంది. అయితే మంత్రి ఇచ్చిన హామీలు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తయితే నడిగడ్డలో సాగునీటి సమస్యలు తీరుతాయని, ఏదో వచ్చాము.. చెప్పాము అనిపోతే కథ మళ్లీ మొదటికి వచ్చే అవకాశం లేకపోలేదు.

### ఘనంగా కొనసాగుతున్న

## గోల్కొండ బోనాల జాతర



**గోల్కొండ ˇనవభూమి:-**తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. చారిత్రాత్మక గోల్కొండ కోట లో బోనాల సమర్పణ ప్రారంభమయ్యాయి. దీంతో ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు..సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోతురాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గోల్కొండలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల జాతర మొదలైంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి.లష్కర్ బోనాల జాతరకు అంకురార్పణ..కాగా తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల జాతరకు ఆదివారం అంకురార్పణ జరగనుంది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతరలో తొలి ఘట్టమైన అమ్మవారి ఘటం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ ఫ్యామిలీ ట్రస్టు చైర్మన్ సురిటి రామేశ్వర్, కామేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి ఆభరణాలను అప్పగించడం ద్వారా ఘటం ఎదుర్కోలు ప్రారంభమవుతుందన్నారు. వచ్చే నెల 13వ తేదీన బోనాలు జరుగుతాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలు చేస్తారని వారు తెలిపారు. 14న ఉదయం 8.30కు రంగం కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

## చినుకు రాలదు.. చింత తీరదు..

**పెద్దపల్లి నవభూమి:-** వరుణుడు ముఖం చాటేయడంతో జిల్లాలో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. వర్షాకాలం ఆరంభమై నెల రోజులు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసి న దాఖలాలు లేవు. ఇప్పటి వరకు జిల్లా సాధారణ వర్షపాతం 148.1 మిల్లీ మీటర్లు కాగా, కేవలం 70.7 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదయ్యింది. సాధారణానికి 52 శాతం లోటు వర్షపాతం ఉంది. ఏ ఒక్క మండలంలో కూడా సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. దీంతో ఈ ఏడాది ఆశించిన మేరకు వర్షాలు పడతాయా, లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ముందే భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించినప్పటికీ, ఒక్క వాన కూడా పడడం లేదు. దుక్కులు దున్ని, వరి నార్లు పోసుకుని, వేసిన ఆరుతడి విత్తనాలు మొలకెత్తడానికి రైతులు దిగు లుతో ఆకాశం వైపు చూస్తున్నారు. మురిపిస్తున్న మబ్బులు.. కదులుతున్న మేఘాలతో రైతులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. వర్షాలు పడక నేలలో వేసిన విత్తనాలు నేలలోనే మాడి పోయే ప్రమాదమేర్పడింది. జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి, వ్యవసాయ బావులు, బోరు బావులు, చెరువులు, కుంటల కింద 2,76,076 ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేయనున్నారని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. గత ఏడాది వానాకాలంలో 2,72,678 ఎకరాల్లో సాగు కాగా, ఈ ఏడాది అదనంగా 3,368 ఎకరాల్లో సాగు పెరగనున్నట్లు అధికారులు అంచనా వేశారు. జిల్లాలో అత్యధికంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలనే సాగు చేస్తున్నారు. వానాకాలంలో 2,12,500 ఎకరాల్లో వరి, 705 ఎకరాల్లో మొక్కజొన్న, 5 ఎకరాల్లో పెసర, 5 ఎకరాల్లో మినుము, 250 ఎకరాల్లో కంది, 10 ఎకరాల్లో వేరుశెనగ, 5 ఎకరాల్లో నువ్వులు, 52,500 ఎకరాల్లో పత్తి, 10,086 ఎకరాల్లో మిర్చి, పసుపు, ఆయిల్ ఫామ్, కూరగాయల పంటలు సాగు కానున్నాయని అధికారులు అంచనా వేశారు. ఈ పంటల సాగుకు గాను 32,447 మెట్రిక్ టన్నుల యూరియా, 7,900 టన్నుల డీఏపీ, 23,453 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 6,331 పొటాష్ ఎరువులు, 600 టన్నుల సూపర్ సల్ఫేట్ ఎరువులు, మొత్తం 70,731 టన్నుల వివిధ రకాల ఎరువులు అవసరం అవుతాయని అంచనా వేశారు.ముదురుతున్న వరి నార్లు.. మొలకెత్తని విత్తనాలు వానాకాలం సీజన్‌కు రైతులు దుక్కులు దున్ని ఆరుతడి విత్తనాలు వేశారు. వర్షాలు పడక ఆ విత్తనాలు కొన్ని నేలలోనే మాడిపోగా, మరికొన్ని మొలకలు ఎండి పోతున్నాయి. జిల్లాలో అత్యధికం గా వరి సాగు కానుండడంతో చాలా మంది రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు మే నెలాఖరులో కురిసిన అకాల వర్షాలకు పచ్చి రొట్ట విత్తనాలు పొలాల్లో చల్లారు. సన్న రకం వరి ధాన్యం పంటను సాగు చేసే



రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుండడంతో చాలా మంది రైతులు సన్నాల సాగు వైపు మొగ్గు చూపారు. 60 నుంచి 70 శాతం వరకు సన్న రకం వరి పంటను పండించేందుకు వరి నార్లు పోశారు. వర్షాలు పడక పోవడంతో దుక్కులు ముందుకు సాగడం లేదు. చెరువులు, కుంటల్లో నీళ్లు అడు గంటి పోగా, వ్యవసాయ బావుల్లో కూడా నీళ్లు తగ్గు ముఖం పడుతున్నాయి. గత ఏడాది ఈ సమ యానికి వరి నార్లు ఊపందుకున్నాయి. 30 శాతానికి పైగా వరి నాట్లు పూర్తయ్యాయి. కానీ ఈ సీజన్‌లో 5 శాతం వరి నాట్లు కూడా పడని పరిస్థితి నెలకొన్నది. వరి తర్వాత అత్యధికంగా పత్తి పంటను సాగు చేస్తుండగా, కొందరు రైతులు ఇప్పటి వరకు కూడా దుక్కిలో విత్తనాలు వేయ లేదు. ఒక చినుకు పడితే విత్తనాలు విత్తాలని చూస్తున్నారు.లోటు వర్షపాతం నమోదు జిల్లాలో సాధారణానికంటే అత్యధికంగా లోటు వర్షపాతం ఓదెల మండలంలో 71 శాతం, సుల్తానా బాద్ మండలంలో 68 శాతం, ఎలిగేడు మండ లంలో 63 శాతం, మంథని మండలంలో 61 శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. అలాగే ?జూల పల్లి మండలంలో 59 శాతం, పెద్దపల్లి మండలంలో 57 శాతం, రామగిరి మండలంలో 55 శాతం, రామగుండంలో 54 శాతం, ధర్మారం మండలంలో 51 శాతం, కమాన్‌పూర్ మండలంలో 47 శాతం, కాల్వశ్రీరాంపూర్ మండలంలో 47 శాతం, అంతర్గాం మండలంలో 43 శాతం, ముత్తారం మండలంలో 29 శాతం, పాలకుర్తి మండలంలో 27 శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. వర్షాల కోసం రైతులు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. వరద పాశం కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవాలయాల్లో జలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మరో వారంలో వర్షాలు కురియకుంటే పంటల సాగు కష్టమేనని రైతులు అంటున్నారు.

## ఘనంగా గోరింటాకు పండుగ



**మఠంపల్లి, నవభూమి:-** మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ సేవా మహిళా సంఘం సభ్యులు ఆషాఢమాసం గోరింటాకు పండుగను శుక్రవారం ఆనందోత్సవాల నడుమ వేడుకగా జరుపుకున్నారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని గోరింటాకు పెట్టుకున్నారు. వివిధ రకాల డిజైన్లను గోరింటాకుతో చేతులపై పెట్టుకొని సందడి చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు సంధ్యారాణి, ఉపాధ్యక్షులు చీదెళ్ల స్వాతి, కార్యదర్శులు వంగవేటి భూలక్ష్మి, కొత్తశ్యామల, వంగవేటి పద్మావతి, సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి గుడికి దారి లేక ఇక్కట్లు



**మహాముత్తారం జూన్29 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి గ్రామ ప్రజలంతా బాగుండాలని మొక్కుకున్నారు. పొలాల మధ్యన ఉన్న పోచమ్మ తల్లి గుడికి దారి లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. మండల కేంద్రంలో ఉన్న దేవత పోచమ్మ తల్లి గుడి దగ్గరికి వెళ్లడానికి ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కళాశాలలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి




**వనపర్తి నవభూమి:-** జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరిపడా మూత్రశాలలను ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు సాయిలీల డిమాండ్ చేశా రు. శుక్రవారం కళాశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. సుమారు 650 మంది విద్యార్థినులు ఉన్నా కేవలం మూడు మూత్రశాలలు మాత్రమే ఉండడం సిగ్గుచేట న్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమం లో కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి రేణు క, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## తల్లులకు నిరీక్షణ..

**సిరిసిల్ల నవభూమి:-** తల్లులకు నిరీక్షణ తప్పడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచే దిశగా గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా సాగిన అమ్మఒడి పథకం లక్ష్యం కొంతమేరకు నేరవేరినా గర్భిణులు, బాలింతలకు అందించే ప్రోత్సాహకానికి ఎదురుచూడక తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అమ్మఒడి పథకం పేరును మదర్ చైల్డ్ హెల్త్‌గా మార్చినా పైసలు మాత్రం అందడం లేదు. మాతా శిశు మరణాలు తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు దోహదపడుతున్న నగదు ప్రోత్సాహకానికి కొద్ది రోజులుగా నిరీక్షణ తప్పడం లేదు. నాలుగు విడతలుగా అందించే ప్రోత్సాహకం దాదాపు మూడేళ్లుగా ఎదురు చూపులకే పరిమితం అయ్యింది. కొద్ది రోజులగా 16 వస్తువులతో కూడిన కిట్లు కూడా నిలిచిపోయాయి. 2017లో ప్రారంభమైన అమ్మఒడి పథకాన్ని మదర్ చైల్డ్ హెల్త్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నా ప్రోత్సాహక బకాయిలు అందకపోవడంతో నిరాశ చెందుతున్నారు.జిల్లాలో రూ 18.03 కోట్ల బకాయిలు..రాజన్న సిరిసిల్ల జిల్లాలో మదర్ చైల్డ్ హెల్త్ పథకానికి సంబంధించిన ప్రోత్సాహక బకాయిలు రూ 18.03 కోట్ల వరకు ఉన్నాయి. బకాయిల కోసం జిల్లాలో 1,28,094 అర్హులు ఉండగా, 67,536 మంది లబ్ధిపొందారు. ఇంకా 60,558 మంది గర్భిణులు, బాలింతలు ఎదురుచూస్తున్నారు. మదర్ చైల్డ్ హెల్త్ స్కీంలో గర్భం దాల్చిన తరువాత మొదటి విడతలో ప్రసవాల సమయంలో రూ.3 వేలు అందిస్తారు. రెండో విడతలో మగబిడ్డ పుడితే రూ 4 వేలు, ఆడబిడ్డ పుడితే రూ 5 వేలు, మూడో విడతలో ఇమ్యునైజేషన్ సమయంలో రూ 2 వేలు, చివరి ఇమ్యునైజేషన్ నాలుగో విడతలో రూ 3 వేలు తల్లి ఖాతాల్లో జమ చేస్తారు. జిల్లాలో పథకం ప్రారంభమైన తరువాత వివిధ సేవలకు సంబంధించిన ప్రోత్సాహకాల్లో గర్భిణుల్లో 20,381 మంది, ప్రసూతి అయినవారు 10,017మంది, మొదటి టీకాలు తీసుకున్నావారు 19,866 మంది, చివరి టీకాలు తీసుకున్నావారు 17,272 మంది లబ్ధి పొందారు. ప్రోత్సాహకం కోసం ఎదురుచూస్తున్న వారి బకాయిలు రూ.18 కోట్ల 3లక్షల 84వేలు ఉన్నాయి. ఇందులో గర్భిణులకు సంబంధించి 14,623 మందికి రూ 4,38,69,000, ప్రసూతి అయిన వారిలో 11,000 మంది రూ 4,95,00,000, మొదటి ఇమ్యునైజేషన్‌కు సంబంధించి 17,790 మందికి రూ 3,55,80,000, చివరి ఇమ్యునైజేషన్‌కు సంబంధించి 17,145 మందికి రూ 5,14,35,000 బకాయిలు రావాల్సి ఉంది. వీటి కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

